# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 104 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

### రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం)**

తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ౦ఐ౦ఓ౦ఎ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్

## అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు



**హైదరాబాద్, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం)**

స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు. 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత ..మిగతా 2లో



## మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

### ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ


### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం)**

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

## లోయలో పడ్డ ట్రక్కు.. 22మంది దుర్మరణం

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన



న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం)దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న హుయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళు న్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు.

## రక్తం రుచిమరిగిన "పరువు"కు "హత్య" ఒకటే ముగింపా...!

### ఆధునిక యుగానికి ఓ మాయని మచ్చగా "పరువు హత్య"

**హైదరాబాద్, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం):**

కన్న వాళ్ళు, తోబుట్టువులు, కుటుంబ సభ్యులు, బందుగణం ఇలా ఒకరిని మించి ఒకరు అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలను కర్కశంగా, పాశవికంగా పరువు పేరుతో హతమార్చి సమర్థించుకోవడం "పరువా"? ఇంకా ఎంతకాలం ఈ దుర్మార్గం,ఇంకా ఎన్ని ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోవాలి. ఈ కర్కశానికి లేదా ముగింపు. ఒక్కొక్క రోజు వార్తా కథనాలు వినాలంటే గుండె ఆగినంత పనవుతుంది మనకు. మళ్లీ ఒక అమ్మాయి లేదా మళ్లీ ఒక అబ్బాయి"పరువు" పేరుతో ఊపిరి తీసేస్తున్నారు. తెలంగాణ మట్టిలో రోజురోజుకూ పెరుగుతున్న ఈ రక్తపు మరకలు మన ఆత్మకు, మన మానవత్వానికే మాయని మచ్చలా ఉ ండిపోతున్నాయి. ఇవి కేవలం హత్యలు కావు, ఇవి మన సమాజం యొక్క కన్నీటి అరుపులు, అణచివేత యొక్క భయంకరమైన గర్జనలు. ఒక్కసారి ఆలోచించండి "పరువు" గల మనుషులారా ప్రేమించినంత మాత్రాన ఒక యువతి గొంతు కోసేయడం, తను ఎంచుకున్న జీవిత భాగస్వామిది వేరే కులం అని ఒక యువకుణ్ణి కడతేర్చడం, తల్లిదండ్రులే, సొంత సోదరులే,రక్త సంబంధీకులే ఈ సందర్భాలలో హంతకులవుతున్నారు. ఇది పరువు కాదు,ఇది పాశవికత! ఇది పితృస్వామ్యం యొక్క రక్తసిక్త ముఖం! ఇది మన అందరి ముఖంపై పూసిన నల్ల మసి లాంటి రక్తం. గత రెండేళ్లలోనే తెలంగాణలో డజన్ల కొద్దీ యువ హృదయాలు ఆగిపోయాయి. రంగారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, ఇలా ఒకటి కాదు ఏ జిల్లా మిగలలేదు. ఒక 23 ఏళ్ల గర్భిణి తన మామ చేతుల్లో ప్రాణాలు విడిచింది. ఒక యువకుణ్ణి రోడ్డు పక్కన బంధించి, ఇనుప రాడ్లతో కొట్టి, గొంతు కోసేశారు. ఒక అమ్మ ఏడ్చింది ,ఒకతండ్రి కన్నీటి ఏడుపు ఆకాశాన్ని తాకింది. కానీ ఆ కన్నీటికి న్యాయం దొరకలేదు. ఎందుకంటే "పరువు" అనే రాక్షసుడు ఇంకా మన మనస్సుల్లో, ఇళ్లల్లోనే జీవించి ఉన్నాడు.



ఈ ఘటనలు పెరగడానికి కారణాలు ఏమిటి? ముందుగా, కులవ్యవస్థ ఇంకా బలంగా ఉండటం. తెలంగాణలో కుల హత్యలు పెరుగుతున్నట్లు ఒక స్పష్టమైన అభిప్రాయం ఉంది, ఇది కుల గర్వం, వివక్షలకు సంబంధించినది. రెండవది, విద్యా లోపం మరియు సాంస్కృతిక మార్పులకు వ్యతిరేకత. ఇటీవల కాలంలో ఆధునిక యువత ప్రేమ, వివాహాల్లో స్వేచ్ఛను కోరుకుంటుంది, కానీ కుటుంబాలు సాంప్రదాయాలకు కట్టుబడి ఉ ంటాయి. మూడవది, చట్టాల అమలు లోపం. భారతదేశంలో పంజాబ్, హర్యానా, రాజస్థాన్ ఇలా ఉత్తరాది రాష్ట్రాల్లో పరువు పేరుతో హత్యలు చేసిన ఉదంతాలు అనేకం. ఇటీవల దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఈ విష సంస్కృతి పెరిగింది. 2025లో అంచనా వేసిన 179 పరువు హత్యలలో తెలంగాణ భాగం గణనీయంగా పెరిగింది. 2020-2022 మధ్య హత్యల గణాంకాలు లభ్యమైనప్పటికీ, ఇటీవలి సంవత్సరాల్లో ఈ పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ హత్యలు కేవలం కుటుంబాలకు మాత్రమే కాదు, సమాజానికి మొత్తం నష్టం. అవి భయాన్ని సృష్టిస్తాయి, యువతలో నిరాశను పెంచుతాయి. ప్రభుత్వం, సమాజ సంస్థలు ఇలాంటి ఘటనలను నిరోధించడానికి కఠిన చట్టాలు అమలు చేయాలి. ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లు, విద్యా కార్యక్రమాలు, కులాంతర వివాహాలను ప్రోత్సహించడం వంటివి అవసరం. మీడియా కూడా ఈ అంశంపై అవగాహన పెంచాలి.

ఇది కేవలం ఒక కుటుంబం సమస్య కాదౌ ఇది మనందరం సిగ్గుతో తల దించుకోవాల్సిన విషయం.

మనం ఆధునికత గురించి మాట్లాడుతాం, స్మార్ట్‌ఫోన్లు పట్టుకుంటాం కానీ ఇంకా మన పిల్లల ప్రేమను "కులం","మతం", "గోత్రం"ప్రాంతాలతో కొలుస్తాం. ఏ శతాబ్దంలో బతుకుతున్నాం మనం? ఇదా మనం కలలు కన్న తెలంగాణ?

ఇక చాలు! ఈ రక్తపాతం ఆగాలి!

ప్రభుత్వం మేలుకోవాలి. ప్రతి జిల్లాలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఎలాంటి వివక్ష లేకుండా శిక్షలు పడాలి. విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో లింగ సమానత్వం, కులాంతర వివాహాల గొప్పతనం గురించి బోధించాలి. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు జరగాలి. ఎవరైనా ప్రేమించినందుకు భయపడకూడదు, బ్రతకడానికి భయపడకూడదు.

ఒక్కసారి మన కళ్లలోకి మనం చూసుకుందాం.

ఈ రోజు చంపబడిన ఆ అమ్మాయి ఆ అబ్బాయిౌ వాళ్లు మన పిల్లలు కావచ్చు. రేపు మన ఇంట్లోనే జరగొచ్చు ఈ దారుణం.

పరువు హత్యలు ఆగాలిౌ లేకపోతే మన పరువంతా యువత చిందించిన రక్తంలో మునిగిపోతుంది.

ఈ రక్తమోడుతున్న గాయానికి మనమంతా కలిసి మందు వేయాలి. ఇక చాలు,ఇంకో ప్రాణం కోల్పోకూడదు!

ప్రేమ గెలవాలిౌ మానవత్వం గెలవాలి దాంట్లో మనమూ భాగస్వామ్యం కావాలి, సమాజాన్ని జాగృతం చేయాలి, ప్రపంచం ముందు తెలంగాణ "పరువు" గెలవాలి!

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం):**

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరా బాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతా ధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

# పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి...**

పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర

వాహనానికి అడ్డు వచ్చి నాతో గోడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మెట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు.

శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు

.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు.

## ఇనుప పరిశ్రమలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



పటాన్ చెరు, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం): పరిశ్రమ లో పనిచేస్తూ అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సుల్తాన్ పూర్ లో ఉన్న ఓ ఇనుము తయారీ పరిశ్రమలో వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న రాజు కమలేష్ ప్రసాద్ (30)ఉత్తర ప్రదేశ్ లోని సావాస గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్ది కాలంగా పని చేస్తున్నాడు. గురువారం పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో అకస్మాత్తుగా మరణించాడు. పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదానికి గురై చనిపోయినట్లు తోటి కార్మికులు చెబుతుండగా, గుండెపోటుతో మరణించాడని పరిశ్రమ యాజమాన్యం చెబుతోంది. ఈ అనుమానాస్పద మరణంపై సమాచారం అందుకున్న అమీన్ పూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




## బొల్లారాన్ని శేరిలింగంపల్లి జోన్‌లో కలపాలని డిప్యూటీ కమీషనర్ కిషన్‌కు వినతి

పటాన్ చెరు, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం): గ్రేటర్ హైదరాబాద్లో నూతనంగా విలీనమైన బొల్లారం మున్సిపాలిటీని శేరిలింగంపల్లి జోన్ లో కలపాలని కోరుతూ జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి నేతృత్వంలో బొల్లారం డిప్యూటీ కమిషనర్ బి కిషన్ కు వినతి పత్రం సమర్పించారు. బొల్లారాన్ని కూకట్ పల్లి జోన్ లో కలిపిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో ఉన్న మూడు మున్సిపాలిటీలలో బొల్లారం డివిజన్ ను కూకట్ పల్లి జోన్ లో కలపడం వలన ప్రజలకి కొంత ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని ఆ విజ్ఞాపన పత్రం లో పేర్కొన్నారు. తెల్లాపూర్ అమీన్ పూర్ లతో పాటు బొల్లారాన్ని కూడా శేర్లింగంపల్లి జోన్ లో కలిపితే బొల్లారం ప్రజలకు కూడా దగ్గరగా ఉంటుంది అని అందులో అభిప్రాయపడ్డారు. ఒకసారి ప్రభుత్వం పునరాలోచించి బొల్లారం డివిజన్ ను శేరిలింగంపల్లి జోన్ లో కలపాలని కోరుకుంటూ బొల్లారం డివిజన్ డిప్యూటీ కమీషనర్ కిషన్ ను కలిసి విన్నవించారు. జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, బీరప్ప , శ్రీకాంత్ యాదవ్, సతీష్, మాజీ ఎంపీటీసీ రత్నం లు విజ్ఞాపన పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.




091 సదరన్ జోనల్ లెవెల్ స్కూల్ బ్యాండ్ పోటీలలో పాల్గొన్న పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్

## రాజేంద్రనగర్‌లో ప్రారంభమైన సదరన్ జోనల్ లెవల్ స్కూల్ బ్యాండ్ పోటీలు

బుద్వేల్ డిసెంబరు 11 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో గురువారం సదరన్ జోనల్ లెవల్ స్కూల్ బ్యాండ్ కాంపిటీషన్స్ ప్రారంభమైనాయి. ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రైనింగ్ (ఎస్సీఈఆర్టీ) డైరెక్టర్ రాధారెడ్డి, జాయింట్ డైరెక్టర్ రాజీవ్, బ్యాండ్ ప్రోగ్రామ్ స్టేట్ కో ఆర్డినేటర్ శ్రీనాథ్, అసిస్టెంట్ స్టేట్ కో ఆర్డినేటర్ జావీద్, విద్యాశాఖ ఉన్నతాధికారులు చంద్రగౌడ్, సత్యనారాయణరెడ్డి, ఎ బాలరాజు, టి విజయ్ సాగర్ లు పాల్గొన్నారు. భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, సమగ్ర శిక్ష సంయుక్తంగా బ్యాండ్ పోటీలను నిర్వహిస్తున్నదన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో కనిపించిన క్రమశిక్షణ, నిబద్ధత, సంగీత నైపుణ్యం ఎంతో బాగుందన్నారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారు రిపబ్లిక్ డే పెరెడ్ లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి 25 టీమ్ లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయన్నారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందచేస్తున్న శివరాంపల్లి బస్తీ నాయకులు

## శివరాంపల్లి బస్తీని సులేమాన్ నగర్ డివిజన్‌లో కలుపవద్దు

బుద్వేల్, డిసెంబరు 11 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ లో ఉన్న శివరాంపల్లి బస్తీని సులేమాన్నగర్ డివిజన్ లో కలుపుతు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయం తీసుకుం టున్నారని, దానిని ఆపాలని కోరుతు శివరాంపల్లి బస్తీకి చెందిన వివిధ పార్టీల నాయకులు, బస్తీ పెద్దలు కోరారు. ఈ విషయమై గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను మైలార్దేవుపల్లిలోని ఆయన నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్తీ పెద్దలు పెంద్యాల చంద్రమోహన్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, వివిధ పార్టీల నాయకులు శాగ ప్రతాప్ రెడ్డి, పడమటి శ్రీధర్ రెడ్డి, ఆర్ యాదిరెడ్డి, పి మోహన్ రావు, రొక్కం మహేందర్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ, శివరాంపల్లి బస్తీని గతంలో మాదిరిగా రాజేంద్రనగర్ డివిజన్ లోనే ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కాటేదాన్ పరిధిలో శివరాంపల్లి ప్రాంతం ఉండేదని, ఆ తర్వాత శివరాంపల్లి వార్డుగా, డివిజన్ గా మారిం దని, మొన్నటి వరకు రాజేంద్రనగర్ డివిజన్ లో ఉన్నామని, చాలా బాగా అభివృద్ధి జరిగిం దన్నారు. తిరిగి సులేమాన్ నగర్ డివిజన్ లో కలిపితే తమకు అన్ని విదాలుగా సమస్యలు ఏర్పడుతాయన్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని శివరాంపల్లి బస్తీని రాజేం ద్రనగర్ డివిజన్ లోనే ఉంచేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

## శివరాంపల్లి బస్తీని రాజేంద్రనగర్ డివిజన్‌లోనే ఉంచాలి

### రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్



బుద్వేల్, డిసెంబరు 11 (నమస్తే ఉదయం) : శివరాంపల్లి బస్తీని సులేమాన్ నగర్ డివిజన్ లో కలుపవద్దని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్, శివరాంపల్లి వాస్తవ్యురాలు పి.అర్చన జయప్రకాశ్ అన్నారు. తాను శివరాంపల్లి బస్తీ నుంచే రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైనానని, ప్రస్తుతం తమ బస్తీని సులేమాన్ నగర్ డివిజన్ లో కలిపితే ఎలా అని ప్రశ్నించారు. శివరాంపల్లి బస్తీ ని రాజేంద్రనగర్ డివిజన్లో నే కొనసాగించాలన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని న్యాయం చేయాలన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ద్వారా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు.

## సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం సర్పంచ్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు

పటాన్ చెరు డిసెంబర్ 11( నమస్తే ఉదయం): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మండల పరిధిలోని 8 పంచాయతిలకు ఎన్నికలు జరగగా 4 పంచాయతీల్లో బీఆర్ఎస్,3 పంచాయితీల్లో కాంగ్రెస్,ఒక పంచాయితీలో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వీరారెడ్డిపల్లి సర్పంచ్ గా బుద్ధుల దుర్గ (బీఆర్ఎస్), నాగిరెడ్డిగూడెం సర్పంచ్ గా గడ్డం లావణ్య (బీఆర్ఎస్), మంబాపూర్ సర్పంచ్ గా కొత్తకొండ భాస్కర్ (కాంగ్రెస్), రామ్ రెడ్డి బావి సర్పంచ్ గా శ్యామల మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్),కొత్తపల్లి సర్పంచ్ గా సూరారం మంజుల (బీఆర్ఎస్), కానుకుంట సర్పంచ్ గా పెంటారెడ్డి (కాంగ్రెస్) విజయం సాధించారు,అనంతారం లో కొమ్ము శ్రీనివాస్ (బీ ఆర్ ఎస్),నల్లవల్లిలో కొరివి రాణి స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

### జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో కాంగ్రెస్ పార్టీకి మరింత ఆదరణ

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం)జుబ్లీహిల్స్ ఉపఎన్నిక లో పార్టీ గెలుపు, గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై, నైసర్గిక స్వరూపశీ మార్పుపై అయన గురువారం కూకట్ పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో బ్లాక్ డివిజన్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం నాయకురాళ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్ లో పార్టీ నాయకుల అభిప్రాయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. కాగా డివిజన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుంది అన్నారు. డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారంభించాలని రమేష్ సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్

కూకట్ పల్లి, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలోని జెరూసలేం ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై క్రిస్టియన్ సోదరులతో కలిసి వేడుకలలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు పాటలు, డాన్సలతో ఎంతో అందంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో పాస్టర్ రెవ.ఎం.రాజు, మమతారాజ్, దాతి రమేష్, నిరంజన్, సంగారెడ్డి, సూరిబాబు, భారత్ గౌడ్, శ్యామ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్‌ల విభజన సమతుల్యంగా జరగలేదు

### అభివృద్ధికి ఆటంకాలు కలుగుతాయి...

### మరోమారు సమీక్షించి డివిజన్ ల విభజన చేయాలి


### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో డివిజన్ల విభజన సమతుల్యంగా లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం నియోజకవర్గం కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డివిజన్ లు 300 కావడంతో కూకట్ పల్లి నియోజకవర్గం లోని డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదని అంతేకాకుండా నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లు, పరిధులు వేరే నియోజకవర్గానికి చేరడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ విధంగా జరగడం వల్ల అభివృద్ధి విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటామని అందువల్ల ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ కార్పొరేషన్లు పక్క నియోజకవర్గంలోకి వెళ్లకుండా సమతుల్యంగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లతో చర్చించి సిఫార్సులు ఏమన్నా ఉంటే ప్రభుత్వానికి సమర్పించే విధంగా చర్యలు తీసుకుందామని నిర్ణయించారు. ఒక కుకట్ పల్లి నియోజకవర్గంలోనే కాకుండా మిగతా అన్ని ప్రదేశాల్లో కూడా ఈ విధంగానే డివిజన్లు విభజించడం వల్ల రాబోయే రోజుల్లో అభివృద్ధికి ఆ టంకాలు కలుగుతాయని మరొకసారి సమీక్షించి డివిజన్లు సమతుల్యంగా విభజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవులు రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సభియా గౌసిద్దీన్, పగుడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తుము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపహాడ్ గ్రామ అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జి.చంద్రశేఖర్**





జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం) : జనగామ జిల్లాలోని పెద్దపహాడ్ గ్రామాభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బలపర్చి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గద్ద చంద్రశేఖర్ అన్నారు. గురువారం పెద్దపహాడ్ గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు అన్ని విధాలుగా బాగు పరిచిన బిఆర్ఎస్ ని గెలిపించాలని ప్రజలను కోరారు. గద్ద చంద్రశేఖర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీ ఊరుకి కావాల్సిన నిధులు తీసుకువచ్చి అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తాడని గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరని కోరారు. అనంతరం గద్ద చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానన్నారు. వృద్ధుల కోసం, యువత కోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరూర్ మండలంలో విజయం సాధించిన సర్పంచ్‌లు



మన్నాపురం నూతన సర్పంచ్ గా ఎన్నికైన మమతా యువరాజు



చిన్న చింతరేవుల సర్పంచ్ గా ఎన్నికైన రాజేష్



ధరూర్ మండలంలో కోతులగిద్ద గ్రామ సర్పంచ్ గా కుర్వ గోవిందమ్మ 256 ఓట్లతో విజయం సాధించారు.



వామన్ పల్లి సర్పంచ్ గా ఎన్నికైన పర్నికా రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్11(నమస్తే ఉదయం)మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు హెూరాహెూరిగా కొనసాగాయి. ధరూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్ర పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు నడిచాయి. ధరూర్ మండలంలో మొత్తం 28 గ్రామాలకు గాను ర్యాలంపాడు , చిన్నపాడు, ద్యాగదొడ్డి, జాంపల్లి గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగ మిగిలిన 24 గ్రామపంచాయతీల సర్పంచులకు, వార్డు సభ్యులకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. మొదట బ్యాలెట్ ఓట్లు లెక్కించిన అధికారులు.. ఆ తర్వాత వార్డు మెంబర్ల ఓట్లు, సర్పంచి ఓట్లను లెక్కించి.. వెంటనే ఫలితాలను ప్రకటించారు. ధరూర్ మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా డీఆర్ విజయ్ 2616ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మన్నాపురం గ్రామ సర్పంచ్ గా మమతా యువరాజు 278, చిన్న చింతరేవుల గ్రామ సర్పంచ్ గా బీజేపీ పార్ట బలపరిచిన

రాజేష్ అయ్యా 662 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వామన్ పల్లి గ్రామ సర్పంచ్ గా పర్నికా రెడ్డి, బూరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా, ఓబులోంపల్లి గ్రామ సర్పంచ్ గా శంకరమ్మ, మార్లబీడు గ్రామ సర్పంచ్ గా నన్నబాయి ఆనంద్, కోతుల గిద్ద సర్పంచ్ గా కుర్వ గోవిందమ్మ, కొత్త పాలెం సర్పంచ్ గా వడ్డే రామకృష్ణ, అల్వాల్ పాడు గ్రామ సర్పంచ్ గా మాణిక్యమ్మ, నీళ్లహళ్లి గ్రామ సర్పంచ్ గా గౌళ్ల రంగారెడ్డి, నెట్టెంపాడు గ్రామ సర్పంచ్ గా కుర్వపద్మమ్మ, నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ గా మల్లారెడ్డి, గార్లపాడు సర్పంచ్ గా శివరాజ్, ఖమ్మంపాడు సర్పంచ్ గా సద్దల మున్నెప్ప, దోర్నాల సర్పంచ్ గా కాపులకుంట శేఖర్ రెడ్డి, గూడెందొడ్డి సర్పంచ్ గా , పద్మమ్మ నర్సింహులు, మాల్ దొడ్డి సర్పంచ్ గా పరమేష్, భీంపురం సర్పంచ్ గా గాళ్ల రఘు, ఎమునోనిపల్లి గ్రామ సర్పంచ్ గా నాగన్న బాయి జయమ్మ , పెద్దపాడు సర్పంచ్ గా దేవరాజు, పార్చర్ల సర్పంచ్ గా వెంకటేశ్వరమ్మ, రేవులపల్లి సర్పంచ్ గా డోలు శృతి విజయం సాధించారు. ఉప్పేర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు వెలువడనున్నాయి.



## బాలాజీ నగర్ కాలనీలో టిఎస్ ఆర్ టిసి బస్సు ప్రారంభం

**హర్షం వ్యక్తం చేసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన స్థానిక ప్రజలు**

కూకట్ పల్లి, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ నుండి గురువారం టీఎస్ ఆర్టీసీ కూకట్ పల్లి బస్ డిపో నూతన బస్సు సర్వీసులు డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత తో కలసి కాలనీ ప్రెసిడెంట్ సాధు ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చంద్ర రెడ్డి, జనరల్ సెక్రటరీ రామరాజు, ట్రెజరర్ ఉదయకుమార్, అర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ మూర్తి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు శ్రీనివాస్, జనరల్ ఏడీసీ రఘువీర్ బస్ సర్వీసులను ప్రాంభించారు. ఈ బస్ సర్వీస్లు బాలాజీ నగర్ నుండి మెహదీపట్నం, కోటి, గచ్చిబౌలి, సికింద్రాబాద్ వరకు రూట్స్ లో అందుబాటులో ఉంటాయి అని కాలనీ వాసులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## ఇందిరా గాంధీపురంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



కూకట్ పల్లి, డిసెంబర్ 11 (నమస్తే ఉదయం) ఇందిరా గాంధీ పురం లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ పురంలో రూ. 10 లక్షల నిధులతో రోడ్డు పనులను, రూ.10 లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజి పనులను గురువారం కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ ఏఈ రాధాకృష్ణ, జలమండలి కాంట్రాక్టర్లు, ఇందిరా గాంధీపురం బస్తి నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరంకార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఇందిరా గాంధీ పురం లో మౌలిక వసతులు అధ్వానంగా ఉండేదని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మౌలిక వసతులతో పాటు మదర్సా స్కూల్ బిల్డింగ్లను కూడా నిర్మించుకున్నామని అన్నారు. బస్తీలో బస్తీ దవాఖాన ను కూడా ఏర్పాటు చేసుకున్నామని, ఈ చిన్న చిన్న పనులు ఇబ్బందులు తలెత్తడంతో వాటి కూడా నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. సమస్యలు లేని ఇందిరా గాంధీపురం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సయ్యద్ గౌస్, అన్వర్, షావుకత్, అస్మత్, నిసార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ వార్డును టెంపుల్ అల్వాల్‌గా మార్చవద్దు: శాంతి శ్రీనివాసరెడ్డి



అల్వాల్ సర్కిల్ ఏఎంసి హేమలతకు వినతి పత్రాన్ని అందించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) డిసెంబర్ 11 (నమస్తే ఉదయం): అల్వాల్ వార్డును టెంపుల్ అల్వాల్ లో చేర్చరాదని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం వార్డుల డీలిమిటేషన్ లో భాగంగా పలు అంశాలను అభ్యంతరం తెలుపుతూ అల్వాల్ ఏఎంసీ హేమలతకు వినతి పత్రాన్ని అందించినట్లు చెప్పారు. అల్వాల్ వార్డును టెంపుల్ అల్వాల్ గా మార్చవద్దని అల్వాల్ వాడుగానే కొనసాగించాలని పలు కాలనీల ను తిరుమల ఎన్క్లేవ్ రిట్రీట్ కాలనీ వెంకటరమణ కాలనీ చంద్రపురం కాలనీలను యధా విధంగా కొనసాగించాలని ఆమె వినతిపత్రం ద్వారా నియమించినట్లు తెలిపారు.



## విశ్వకర్మలకు ఎల్లవేళలా అండగా ఉంటా: ఎమ్మెల్యే బండారి లక్ష్మీ రెడ్డి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఎస్ రావు నగర్) డిసెంబర్ 11( నమస్తే ఉదయం): నిరుపేద విశ్వకర్మలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం విశ్వకర్మ ట్రస్ట్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతు విశ్వకర్మలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారి ఎదుగుదలకు అన్ని విధాల అండగా నిలుస్తానని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ఆపరా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ, మారుతి నగర్ లో విశ్వకర్మ ట్రస్ట్ వారు నిర్మించిన విశ్వకర్మ ట్రస్ట్ భవన్ వార్షికోత్సవంలో పూజ చూసినట్టు చెప్పారు. విశ్వకర్మ ట్రస్ట్ చైర్మన్ కలకొండ బిక్షపతి చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. తలదాత విశ్వకర్మ ట్రస్ట్ గౌరవ చైర్మన్ మారోజు నరసింహ చారి జన్మదినం సందర్భంగా ఆయనను సన్మానించారు. ట్రస్టు ప్రధాన సలహాదారులు విశ్వకర్మ ట్రస్ట్ సభ్యులు వడ్లోజు జ్యోతిర్మయా చారి, ప్రధాన కార్యదర్శి మహంకాళి నరసింహ చారి, కోశాధికారి అందోజు రామాచారిల సమక్షంలో, పురోహితరత్న రాళ్ల బండి లంకేశ్వర చారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నిరుపేదలైన విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న వారికి అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, శత్రఙ్ఞచారి, విష్ణ సాయి ప్రసాద్, గట్టోజు రాము,గుంటొజు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సంతాన వేణుగోపాల స్వామి రథోత్సవం



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(నమస్తే ఉదయం) గద్వాల జిల్లా పట్టణ కేంద్రంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఘనంగా రథోత్సవం కార్యక్రమంలో ముందుగా విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం హెూమ కార్యక్రమం జరిగింది. హెూమ కార్యక్రమంలో రాజవంశీయులు వెంకటాద్రి రెడ్డి , సతీమణి ఉషారాణి భక్తాదులు పాల్గొన్నారు. స్వామి వారి యొక్క రథోత్సవం కృష్ణవేణి విగ్రహం వరకు అక్కడ నుండి మళ్ళీ దేవస్థానానికి తిరిగి వస్తుందని వెంకటాద్రి రెడ్డి తెలియజేశారు.

## జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**87.33 శాతం పోలింగ్ నమోదు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(నమస్తే ఉదయం): 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం జిల్లాలోని 5 మండలలోని మొదటి విడుద ఎన్నికల సందర్భంగా స్టేషన్ ఘనపూర్ 86.10 శాతం, చిల్పూర్ 86.59 శాతం, రఘునాథ్ పల్లి 88.03 శాతం, జాఫర్గడ్ 85.85 శాతం, లింగాల గణపురం 89.71 శాతం పోలింగ్తో మొత్తంగా 87.33 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు తలేత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



నాచారంలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బంగారు లక్ష్మారెడ్డి...

## నాచారం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాచారం డివిజన్ ) డిసెంబర్ 11 ( నమస్తే ఉదయం ):- నాచారం డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారంలో 68 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాచారం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తాను అన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఎదురుగా ఉన్న వీధిలో క్రియేటివ్ నివాస్ అపార్ట్మెంట్ దారిలో 25 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని చెప్పారు. రాఘవేంద్ర నగర్ ఎంట్రన్స్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో సి సి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దీ=ూ బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, డి ఈ బాలకృష్ణ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్, కాలనీ వాసులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కాంగ్రెస్ అభ్యర్థుల ఘనవిజయం

**మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మేడ్చల్ మున్సిపాలిటీ ) డిసెంబర్ 11 ( నమస్తే ఉదయం ): గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ అన్నారు. గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలో 2025 తొలి విడతలో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం,కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనమని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ అన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు,ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. నిరంతరం మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని దిమా వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని ఆయన తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ఇందిరమ్మ ప్రజాపాలన సంక్షేమం-అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని,ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ అన్నారు.

# కొత్త ముసాయిదా విత్తనాల బిల్లు 2025లో తెలంగాణ ఉద్యాన నర్సరీల నమోదు (నియంత్రణ) చట్టం2010ని జాతీయ నమూనా చట్టంగా స్వీకరించండి..

### శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి



రాజేంద్రనగర్,డిసెంబర్11(నమస్తే ఉదయం) భారతదేశంలో ఉద్యానవన పంటల విస్తారమైన అవకాశాల దృష్ట్యా,ఇది అత్యంత శక్తివంతమైన రంగాలలో ఒకటిగా ఉద్భవించింది.భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది.దీనికి నాణ్యమైన నర్సరీలు, కూరగాయల విత్తనాలు వంటి ప్రధాన నాణ్యమైన ఇన్‌పుట్‌లు అవసరం.రైతుల ఆదాయాన్ని పెంచడం, ఉపాధిని సృష్టించడం,విలువ జోడింపును ప్రోత్సహించడంతో పాటు ఎగుమతులను పెంచడం ద్వారా ఉద్యానవన పంట గ్రామీణ శ్రేయస్సుకు కీలకమైన చోదక శక్తి కూడా.ఈ నేపథ్యంలో, భారతదేశ ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి,ప్రైవేట్ కూరగాయల విత్తనాలు,పండ్ల నర్సరీలను నియంత్రించడంలో విజయం సాధించినందున,తెలంగాణ ఉద్యానవన నర్సరీల రిజిస్ట్రేషన్ (నియంత్రణ)చట్టం,2010ను కొత్త ముసాయిదా విత్తనాల బిల్లు 2025లో చేర్చడానికి జాతీయ నమూనా చట్టంగా స్వీకరించాలని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి తెలిపారు.ప్రతిపాదిత ముసాయిదా విత్తన బిల్లు,2025లో మొక్కల నర్సరీల గురించి కొన్ని నిబంధనలు మాత్రమే చేయబడ్డాయి.కానీ ఉద్యాన నర్సరీ మొక్కలు, అంటు మొక్కల నాణ్యతను నియంత్రించడానికి అవి సరిపోవు అని ఆయన అన్నారు.విత్తన ప్యాకెట్లపై మాత్రమే కాకుండా,ఎండ్-టు-ఎండ్ ట్రేసబిలిటీ కోసం నర్సరీ,అంటు మొక్కలకు సైతం తప్పనిసరి చేయాలని ఆయన నొక్కి చెప్పారు.తెలంగాణ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్(నియంత్రణ)చట్టం, 2010 అన్ని ఉద్యానవన నర్సరీలకు ప్రామాణికమైన, ఆరోగ్యకరమైన,నాణ్యమైన మొక్కలు,అంటు మొక్కల ఉత్పత్తి ,పంపిణీని నిర్ధారించడానికి తప్పనిసరి లైసెన్సింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు.'చట్టం కీలక నిబంధనలను నిర్వచిస్తుంది.సమర్థ అధికారులను నియమించడానికి,ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ప్రతి నర్సరీ యజమాని నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా లైసెన్స్ పొందడం,కాలానుగుణంగా పునరుద్ధరించడం తప్పనిసరి చేస్తుంది.ఈ చట్టం లైసెన్స్ హోల్డర్ల విధులను వివరిస్తుంది.వీటిలో ఖచ్చితమైన రికార్డులను నిర్వహించడం వంటివి ఉన్నాయి.తెగుళ్ళు,వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి నిర్దిష్ట ఉద్యానవన మొక్కల దిగుమతి,ఎగుమతి లేదా రవాణాను నియంత్రించడానికి లేదా నిషేధించడానికి కూడా ఇది ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది'అని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు.'రైతులు,వినియోగదారులను రక్షించడానికి, ఈ చట్టం నిబంధనలను పాటించని సందర్భాలలో లైసెన్స్‌లను తనిఖీ చేయడం,నిలిపివేయడం,రద్దు చేయడానికి యంత్రాంగాలను అందిస్తుంది.అప్పీళ్లు, సవరణలకు సంబంధించిన నిబంధనలతో పాటు, ఇది అధికారులకు నర్సరీలలోకి ప్రవేశించి తనిఖీ చేసే అధికారాన్ని ఇస్తుంది.ఉల్లంఘనలకు జరిమానాలను విధిస్తుంది.కంపెనీలు లేదా సంస్థలను వాటి నిర్వహణలో జరిగిన నేరాలకు జవాబుదారీగా ఉంచుతుంది.ఈ లక్షణాలు సమిష్టిగా బలమైన నియంత్రణ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తాయి. ఉద్యాన నర్సరీ కార్యకలాపాలపై జాతీయ పర్యవేక్షణను బలోపేతం చేయడానికి సీడ్స్ బిల్లు 2025లోతెలంగాణ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్ (నియంత్రణ) చట్టం,2010 చేర్చాలి' అని డాక్టర్ దండ రాజిరెడ్డి,విసి,ఎస్కేఎల్‌టిజిహెచ్‌యు అన్నారు.



గ్రామ సర్పంచిగా ఎన్నికైన శేఖర్ యాదవ్ భారీ విజయోత్సవ ర్యాలీ

## నర్కుడ గ్రామ సర్పంచ్‌గా గడ్డం శేఖర్ యాదవ్

### భారీ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు

### మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజం

శంషాబాద్,డిసెంబర్11(నమస్తే ఉదయం)రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్ 1431 కోర్టు మెజార్టీతో భారీ విజయం సాధించారు.ఈ సందర్భంగా గ్రామం పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ విజయోత్సవ ర్యాలీలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,శంషాబాద్ మాజీ జడ్పీటిసి నీరటి తన్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్ పాలనపై పూర్తి సంతృప్తిగా ఉన్నారన్నారు.అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలన వైపే మొగ్గు చూపుతున్నారన్నారు.

## రాజేంద్రనగర్ సీఐగా ముత్తుయాదవ్

రాజేంద్రనగర్,డిసెంబర్11(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సీఐగా ముత్తుయాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న సీఐ కాస్త్రోరెడ్డిని హైదరాబాద్ మల్టీజోన్ 2 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.ఆయన స్థానంలో కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న ముత్తుయాదవ్ ను నియమించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ముత్తుయాదవ్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు సేవలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు,సిబ్బంది అభినందనలు తెలిపారు.



పదవి బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రనగర్ నూతన ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్

# వ్యవసాయ విద్యను అట్టడుగు వర్గాల విద్యార్థులకు అందజేసాం

### వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



రాజేంద్రనగర్, డిసెంబరు 11 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం 1800ల అండర్ గ్యాడ్యుయేట్ సీట్లను భర్తీ చేయడం జరిగిందని వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. గురువారం రాజేం ద్రనగర్ లోని విస్తరణ విద్యా సంస్థ (ఈఈఐ) సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మల్లారెడ్డి తో కలసి వివరాలను వెల్లడించారు. వ్యవసాయ విద్య ను అట్టడుగు వర్గాల విద్యార్థులకు అందజేయాలనే నిర్ణయం తీసుకుని ఈ సంవత్సరం ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సహాకారంతో ఈ సంవత్సరం వ్యవసాయ కూలీల పిల్లలకు 180 సీట్లను కేటాయిం చడం జరిగిందన్నారు. వాటిలో 140 మంది విద్యార్థులు చేరారన్నారు. ఫార్మర్మ్ కోటా లో 460సీట్లను భర్తీ చేశామన్నారు. స్పెషల్ కేటగిరి ద్వారా భర్తీ చేసే సీట్లకు అడ్మిషన్ సమయంలో రూ. 10లక్షలు. సంవత్సరానికి ఒక లక్ష చొప్పున కట్టించుకునే వారని, దానిని ఈ సంవత్సరం రూ. 5 లక్షలకు తగ్గించి ఎనిమిది సెమిస్టర్లుగా విభజించి ఫీజును తీసుకున్నామన్నారు. గతంలో కం టే ఈ సంవత్సరం 200 సీట్లను స్పెషల్ కేటగిరి లో అదనంగా పెంచడం జరిగిందన్నారు. సీట్లు పెంచడం, ఫీజు ను తగ్గించడంతో చాలా మంది విద్యార్థులు వ్యవసాయ విధ్యను అభ్యసిం చడానికి ముందుకు వచ్చారన్నారు. రూ. 34లక్షలు గా ఉన్న ఎస్ఆర్ఎఐ సీటును రూ. 10లక్షలకు తగ్గించడం జరిగిందన్నారు. రూ.34లక్షలు గా ఫీజు ఉన్న సమయంలో రూ.30లక్షలు అడ్మిషన్ సమయంలో తీసుకుని, సంవత్సరానికి లక్ష రూపాయలు తీసుకునే వారని గుర్తు చేశారు. ఫీజు తగ్గించి రూ.10లక్షలు చేశామని, దానిని కూడా ఎనిమిది విడతలుగా తీసుకున్నామన్నారు. స్థోమత కలిగిన విద్యార్థులు ఆస్ట్రేలియా లో వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో చదువుకోవడానికి అవకాశం కూడా కల్పించామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం కు కేంద్రం నుంచి బడ్జెట్ ఇవ్వాలని కోరుతు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సహకారంతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నాబార్డు ద్వారా కూడా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహయం తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 550 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం అనుమతిస్తే వాటిని భర్తీ చేస్తామన్నారు.

# సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం సర్పంచ్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు




నందిగామ కాంగ్రెస్ సర్పంచ్ విక్రం గౌడ్



భానూరు సర్పంచ్ శాంతయ్య



నల్లవల్లిలో సర్పంచ్ గా గెలిచిన నీలం మధు మద్దతు పలికిన స్వతంత్ర అభ్యర్థి

పటాన్ చెరు డిసెంబర్ 11( నమస్తే ఉదయం): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మండల పరిధిలోని 8 పంచాయతిలకు ఎన్నికలు జరగగా 4 పంచాయతీల్లో బీఆర్ఎస్,3 పంచాయితీల్లో కాంగ్రెస్,ఒక పంచాయితీలో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వీరారెడ్డిపల్లి సర్పంచ్ గా బుద్ధుల దుర్గ (బీఆర్ఎస్), నాగిరెడ్డిగూడెం సర్పంచ్ గా గడ్డం లావణ్య (బీఆర్ఎస్), మంబాపూర్ సర్పంచ్ గా కొత్తకొండ భాస్కర్ (కాంగ్రెస్), రామ్ రెడ్డి బావి సర్పంచ్ గా శ్యామల మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్),కొత్తపల్లి సర్పంచ్ గా సూరారం మంజుల (బీఆర్ఎస్), కానుకుంట సర్పంచ్ గా పెంటారెడ్డి (కాంగ్రెస్) విజయం సాధించారు,అనంతారం లో కొమ్ము శ్రీనివాస్ (బీ ఆర్ ఎస్),నల్లవల్లిలో కొరివి రాణి స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. పటాన్ చెరు మండల పరిధిలోని మూడు పంచాయితీల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పటాన్ చెరు మండల పరిధిలోని మూడు గ్రామాల పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు బానూరు సర్పంచ్ గా శాంతయ్య , నందిగామ సర్పంచ్ గా విక్రమ్ గౌడ్ , క్యాసారం సర్పంచ్ గా గోవర్ధన్ రెడ్డి విజయం సాధించారు. పటాన్చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ గెలుపొందిన సర్పంచ్ లకు అభినందనలు తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(నమస్తే ఉదయం) మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం మొదటి విడుతలో రంగారెడ్డి జిల్లాలో 7 మండలాలో ఎన్నికలు నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు.



## రౌడీషీటర్ షేక్ ఆమేర్‌కు సైబరాబాద్ బహిష్కరణ




రౌడీ షీటర్ షేక్ అమేర్ కు బహిష్కరణ నోటీస్ ను అందచేస్తున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు

బుద్వేల్, డిసెంబరు 11 (నమస్తే ఉదయం) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శాం తిభద్రతలను భంగపరుస్తు ప్రజలలో భయం, అ సురక్షిత భావాలను సృష్టిస్తున్న రౌడీ షీటర్ షేక్ ఆమేర్ (26) ను అత్తాపూర్ పోలీసుల ప్రతిపాధనలతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆరు నెలల పాటు సైబరాబాద్ కమిషనరేట్ పరిధి నుంచి బహిష్కరణ చేస్తు ఉత్తర్వులను జారీ చేశారు. ఆ ఉత్తర్వులను గురువారం అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు రౌడీషీటర్ అయిన షేక్ ఆమేర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, జల్ పల్లి , షాహీన్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ ఫరూక్ కుమారుడు, అల్మారా పనులు చేసుకునే షేక్ ఆమేర్ ప్రస్తుతం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం ఎం పహాడీ సమీపంలోని కిషోరి మజీదు సమీపంలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో గల బండ్లగూడ, బాలాపూర్, రాజేంద్రనగర్, పహాడీషరీఫ్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు పోలీస్ స్టేషన్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 12 కేసులు ఉన్నాయి. వాటిలో ప్రజలను బెదిరింపులకు గురి చేయడం, సాక్షాలు ఇవ్వకుండ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం కలుగచేయడం లాంటివి చేస్తున్నాడు. హత్య, కిడ్నాప్ లాంటి కేసులు, మారణాయుధాలు కలిగి ఉండటం లాంటి కేసులలో అతను నిందితుడు. పలు మార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా అతని ప్రవర్తన లో మార్పు కనిపించలేదు. అతనికి షోకాజ్ నోటీసులు అందజేసినప్పటికి ఎలాం టి సమాధానం ఇవ్వకపోవడంతో అతనిపై సైబరాబాద్ బహిష్కరణ విదించారు. బహిష్కరణ కాలంలో షేక్ అమేర్ నివాసం ఉంటున్న ప్రాంతం, సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ వివరాలు అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ కు తెలియజేయాల్సి ఉంటుందుని సూచించారు. ప్రజల భద్రత, శాంతి, భయం లేకుండ జీవించడానికి పోలీసులు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు.



కిక్ బాక్సింగ్ పోటీల విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## కిక్ బాక్సింగ్‌లో విజేతకు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అభినందనలు

బుద్వేల్ డిసెంబరు 11 (నమస్తే ఉదయం) : తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీలలో 42కేజీ ల విభాగంలో హరిక రెండు గోల్డ్ మెడల్స్ గెలిచి ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాదించింది. పూజారి గౌరి 28కేజీల విభాగంలో మూడు సిల్వర్ మెడల్స్, 42 కేజీల విభాగంలో పి. అఖిల్ ఒక సిల్వర్ మెడల్ లు గెలిచి 2026 లో డిల్లీలో జరిగే ఇం టర్నేషనల్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాదించారు. వారిని గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ అభినందించారు. వారికి కోచ్ గా ఉన్న నర్సింగ్ రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733